క్లుప్తంగా

హైవేపై గుంతల పూడ్చివేత



కామారెడ్డి క్రైం: భారీ వర్షాలకు కామారెడ్డికి సమీపంలోని టేక్రియాల్ వద్ద జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతలను దేవునిపల్లి ఎస్సై ప్రసాద్ ఆధ్వర్యంలో పూడ్చివేయించారు. వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు గుంతలను పూడ్చివేసినట్లు ఎస్సై తెలిపారు.

పోలింగ్ స్టేషన్ పరిశీలన

నస్రుల్లాబాద్(బాన్సువాడ): కామిశెట్టిపల్లి పోలింగ్ స్టేషన్‌ను గురువారం తహసీల్దార్ బావయ్య పరిశీలించారు. ఎన్నికల విధుల్లో భాగంగా పోలింగ్ స్టేషన్‌ను సందర్శించి సౌకర్యాల గురించి ఆరా తీశారు. సిబ్బంది ఉండడానికి కనీస వసతులు కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో ఉన్న ఓటర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అక్టోబరు 1 వరకు 18 ఏళ్లు పూర్తి చేసుకున్న వారు ఓటు కోసం దరఖాస్తును బీఎల్‌వోలకు సమర్పించాలన్నారు. ఆయన వెంట గిర్దావార్ అంజు, పంచాయతీ కార్యదర్శి శశిధర్, తదితరులున్నారు.

ఎంపీటీసీ రిలే నిరాహార దీక్ష



ఎల్లారెడ్డి: అన్నాసాగర్ ఎంపీటీసీ పరిధిలోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపీటీసీ జంగిటి ఉమాదేవి గురువారం ఎల్లారెడ్డి పట్టణంలోని తెలంగాణ తల్లి ప్రాంగణంలో రిలే నిరాహార దీక్ష చేశారు. పోచారం కాలువ డీ–73ని అన్నాసాగర్ వరకు నిర్మాణం చేయాలని, తిమ్మారెడ్డి కట్టకింది తండా కల్వర్టు ఎత్తు పెంచాలని, తిమ్మారెడ్డి గేట్ నుంచి తిమ్మారెడ్డికి వెళ్లే రోడ్డుపై గల లోలెవల్ వంతెన నిర్మాణం చేపట్టాలని, ఇళ్లు లేని వారికి ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్ష చేశారు. సమస్యలను పరిష్కరించేంత వరకు రిలే నిరాహార దీక్షను కొనసాగిస్తానని ఎంపీటీసీ తెలిపారు.

బలహీనమైన ఇళ్లలో ఉండొద్దు



ఎల్లారెడ్డి: బలహీనంగా, కూలడానికి సిద్ధంగా ఉన్న ఇళ్లలో నివసించొద్దని మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ అన్నారు. గురువారం ఎల్లారెడ్డి పట్టణంలోని పలు వార్డులలో ఆయన తిరిగి పరిశీలించారు. ఇనుప విద్యుత్ స్తంభాలను తాకవద్దని, అత్యవసరమైతేనే ఇంటి నుంచి బయటకు రావాలని అన్నారు.

గంజి వ్యాపారి మృతి



భిక్కనూరు: మండల కేంద్రానికి చెందిన ప్రముఖ గంజి వ్యాపారి(వ్యవసాయ మార్కెట్) సామల బాల్‌నర్సయ్య(70) గురువారం మృతి చెందారు. బాల్‌నర్సయ్య మృతి వార్త తెలుసుకున్న మండలంలోని ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నేతలు, వ్యాపారులు ఆయన ఇంటికి వచ్చి నివాళులర్పించారు. అంత్యక్రియలను భిక్కనూరు మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహిస్తున్నట్లు బంధువులు తెలిపారు. ఆయనకు భార్య అనురాధ, కుమారులు భరత్‌కుమార్, బాలప్రసాద్, బాలసుబ్రహ్మణ్యం, భగీరథ్‌లు ఉన్నారు.

పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కార్యక్రమం వీక్షణ

భిక్కనూరు: రామేశ్వర్‌పల్లి, పెద్దమల్లారెడ్డి గ్రామాల్లో పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కార్యక్రమాన్ని గురువారం సింగిల్ విండోల్లో రైతులతో కలిసి వీక్షించారు. కేంద్ర ప్రభుత్వం రైతాంగం కోసం అందిస్తున్న సబ్సిడీల గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, విండో డైరెక్టర్ శంకర్, నేతలు రాజేందర్, యాదగిరిగౌడ్, బాల్‌లింగం, సుధాకర్‌రెడ్డి, విలాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

ఎల్లారెడ్డి: మత్తమాల గ్రామంలో పలువురిని ఎమ్మెల్యే జాజాల సురేందర్ గురువారం పరామర్శించారు. గ్రామంలో మాజీ సర్పంచ్ పద్మారావు తల్లి మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను, అనారోగ్యంతో బాధ పడుతున్న సంగయ్య, లచ్చయ్యలను ఎమ్మెల్యే పరామర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ అశోక్‌రెడ్డి, జెడ్పీటీసీ ఉషాగౌడ్, మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, డీసీసీబీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

అంగన్‌వాడీ టీచర్‌కు..

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): గోపాల్‌పేట అంగన్‌వాడీ టీచర్ తులసిని గురువారం ఎమ్మెల్యే సురేందర్ పరామర్శించారు. తులసి ఇటీవల ప్రమాదవశాత్తూ గాయపడ్డారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే, తులసి ఆరోగ్య పరిస్థితిపై ఆమె భర్త కాంతంను వివరాలు అడిగి తెలుసుకున్నారు.



బోర్లంలో కోతకు గురైన చెరువు కట్టను పరిశీలిస్తున్న ఎంపీపీ నీరజ వెంకట్రాంరెడ్డి



లింగంపేట: పెద్దమ్మ గుడి వద్ద వేప చెట్టు విద్యుత్ తీగలపై పడటంతో నిలిచిపోయిన విద్యుత్ సరఫరా



జిల్లా కేంద్రంలో శిథిలావస్థలో ఉన్న ఇల్లును కూల్చివేయిస్తున్న అధికారులు



లింగంపేట సమీపంలో దిగబడిన యూరియా లారీని జేసీబీ సాయంతో బయటకు తీస్తున్న స్థానికులు

వాన జోరు.. వరద హోరు

- బుధవారం రోజంతా కురిసిన వర్షం
- పొంగుతున్న వాగులు, వంకలు
- చెరువులను తలపిస్తోన్న వంట పొలాలు



భిక్కనూరు: ఉధృతంగా ఎర్ల కట్టవాగు



నాగిరెడ్డిపేట: జప్తిజాన్కంపల్లి చెరువు వద్ద..

ఆకాశానికి చిల్లు పడ్డట్లు రోజంతా కురిసిన వర్షంతో జిల్లాలో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. చెరువులు, కుంటలన్నీ నిండిపోయి మత్తడి దూకుతున్నాయి. వేసిన పంటలన్నీ నీటితో నిండిపోయి చిన్నసైజు చెరువులను తలపిస్తున్నాయి. చాలా చోట్ల వాగులు, వంకలు వంతెనలపై నుంచి ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయి. ఈ కారణంగా చాలా చోట్ల రోడ్లు దెబ్బతిన్నాయి. మద్నూర్ పరిధిలో పలు గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. చాలా గ్రామాలకు రాకపోకలు తెగిపోయాయి.



గాంధారి-బాన్సువాడ ప్రధాన రహదారిలో కూలిన చెట్టును తొలగిస్తున్న దృశ్యం



పిట్లం: తిమ్మనగర్‌లో నల్లవాగు వంతెన వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న అధికారులు



సంతాయిపేట్‌లో ఉప్పొంగుతున్న భీమేశ్వర వాగు



గాంధారి: ఉధృతంగా సర్వాపూర్ వాగు



జిల్లా కేంద్రంలో రోడ్లపై పనులను పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

నిలిచిపోయిన రాకపోకలు

వాగులు వంకలు పొంగిపొర్లడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అటువైపు ఎవరూ వెళ్లకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకున్నారు. స్థానిక అధికారులు దగ్గరుండి పర్యవేక్షణ చేస్తున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



దోమకొండ: చింతమాన్‌పల్లి-క్యాసంపల్లి మధ్య



తిమ్మారెడ్డి శివారులో..ఎస్సై గణేష్



ఫరీదుపేటకు వెళ్లే దారిలో.. లొట్టివాగు



బీబీపేట: ఉధృతంగా కూడవెల్లి వాగు

నీట మునిగిన పంటలు



బాన్సువాడ: పాత బాన్సువాడలో..



రాజంపేటలో ..



దోమకొండలో..



నర్వ శివారులో..

పలు గ్రామాల్లో కూలిన ఇళ్లు

వారం రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నివాసపు గృహాలు కూలిపోతున్నాయి. బుధవారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షానికి బలహీనంగా ఉన్న ఇళ్లు కొన్ని పాక్షికంగానూ, మరి కొన్ని పూర్తిగా కూలాయి. బాధితులను అధికారులు మరో చోట ఆశ్రయం కల్పించారు. ప్రభుత్వం నుంచి సాయం ఇప్పించాలని బాధితులు కోరారు.

– సాక్షి నెట్‌వర్క్



సదాశివనగర్‌లో..



బాన్సువాడ రూరల్:కొత్తాబాదిలో..



బాన్సువాడ రూరల్: దేశాయిపేట్‌లో..



ఎల్లారెడ్డి రూరల్: కల్యాణి గ్రామంలో..



బిచ్కుంద: మెక్కా గ్రామం చుట్టూ వరదనీరు



జుక్కల్‌లో వరద ఉధృతికి కొట్టుకుపోయిన తాత్కాలిక రోడ్డు



ఒడ్డేపల్లి తండాలో నేలకూలిన ఇల్లు



పెద్దకొడప్‌గల్: సర్దార్ తండాలో..

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- ఎమ్మెల్యే జాజాల సురేందర్

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): పోచారంప్రాజెక్టుకు భారీగా వరదనీరు పోటెత్తుతుండడంతో నీటిపారుదలశాఖ అధికారులతోపాటు మండలంలోని మంజీర పరివాహక ప్రాంత గ్రామాల అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ తెలిపారు.పోచారం ప్రాజెక్టును గురువారం స్థానిక నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. బంజర సమీపంలో మంజీర పరివాహక ప్రాంతాలలో పంటల పరిస్థితిపై స్థానిక నేతలను అడిగి తెలుసుకున్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండి గ్రామాలలో పరిస్థితులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. నీటిపారుదలశాఖ అధికారులు సైతం అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని చెప్పారు. ఆయనవెంట ఎల్లారెడ్డి ఏఎంసీ చైర్మన్ నారాయణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సిద్ధయ్య ఉన్నారు.



బంజర సమీపంలో మంజీర ముంపు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సురేందర్

కొనసాగుతున్న స్వీపర్ల దీక్షలు

కామారెడ్డి రూరల్: ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్ పాఠశాలల్లో 40 ఏళ్లగా పనిచేస్తున్న స్వీపర్లను రెగ్యులర్ చేయాలని కోరుతూ పార్ట్‌టైం స్వీపర్ల సంఘం ఆధ్వర్యంలో కామారెడ్డి ఆర్డీవో కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 32వ రోజుకు చేరుకున్నాయి. తమను రెగ్యులరైజ్ చేసి రూ.27 వేలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. నాయకులు బాలయ్య, అశోక్, మునీరొద్దీన్, శంకర్, గంగయ్య, విఠల్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



కామారెడ్డి ఆర్డీవో కార్యాలయం ఎదుట దీక్షలు చేపడుతున్న స్వీపర్లు

టార్పాలిన్ అందజేత

పిట్లం(జుక్కల్): మండల కేంద్రంలోని గాంధీనగర్ కాలనీలో వర్షానికి వడ్డే రాములు నివాసపు ఇల్లు కూలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు గురువారం బాధిత కుటుంబ సభ్యులకు ఇంటిపై కప్పుకోవడానికి టార్పాలిన్ కవర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇంకా ఎవరైనా ఇళ్లు వర్షాలకు దెబ్బతింటే తమ దృష్టికి తీసుకొస్తే వారికి కూడా టార్పాలిన్లు అందజేస్తామని పేర్కొన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డివిజన్ అధ్యక్షుడు వేణుగోపాల్, మండల అధ్యక్షుడు నవీన్, తదితరులు పాల్గొన్నారు.



టార్పాలిన్ అందజేస్తున్న రెడ్ క్రాస్ సభ్యులు

ఆధ్యాత్మికం

సాయి మందిరంలో గాయత్రి యజ్ఞం



కామారెడ్డి రూరల్: ఉగ్రవాయి శివారులోని షిరిడీ సాయి ప్రేమ మందిరంలో అధిక శ్రావణమాస గురువారాన్ని పురస్కరించుకుని గాయత్రి పరివార్ నర్సయ్య ఆధ్వర్యంలో గాయత్రి యజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి అర్చనలు, అభిషేకాలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకుడు బచ్చు విజయ్‌కుమార్, సర్పంచ్ జూకంటి సుమిత జనార్దన్‌రెడ్డి, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాంకు ఘన నివాళులు



పిట్లంలో నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నేతలు



కామారెడ్డిలో.. ఆర్డీవో శ్రీనివాస్‌రెడ్డి

పిట్లం/బాన్సువాడ/కామారెడ్డిఅర్బన్/భిక్కనూరు: శాస్త్రవేత్త, భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని గురువారం జిల్లాలో పలుచోట్ల నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ప్రపంచం గర్వించదగ్గ శాస్త్రవేత్త అబ్దుల్ కలాం అని కొనియాడారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.



బాన్సువాడలో ఏఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..



రామేశ్వర్‌పల్లిలో..

భక్తిశ్రద్ధలతో పీర్ల పండగ



మద్నూర్(జుక్కల్): మండలంలోని కోడిచిర, సుల్తాన్‌పేట్ గ్రామాల్లో పీర్ల పండగను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పీర్లకు ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పీర్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.